విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 25 జనవరి 2025   8 పేజీలు

సామాజిక రుగ్మతలు రూపుమాపాలి

- ఆడపిల్లలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సామాజిక రుగ్మతలను రూపుమాపి ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎదిగే సమాజ ఆవిష్కరణకు చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వ యంత్రాంగానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. "జాతీయ బాలిక దినోత్సవాన్ని" పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్సు హాలులో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా, మేయర్ శ్రీమతి గంగాధ

సుజాత, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముందుగా "బాలికా స్వేచ్ఛ - బాల్య వివాహాల నివారణ' కోసం మద్దతుగా ఏర్పాటు చేసిన బ్యానర్‌పై వీరు సంతకాలు చేసారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఆడ పిల్లలు లేని సమాజం చీకటితో సమానమని వ్యాఖ్యానించారు. ఆడపిల్లలు పుట్టకూడదను కోవడం, బాల్య వివాహాలు చేయడం వంటి రుగ్మతలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు భాధ్యత నిర్వహించాలని ఆయన అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను నివారించడం కోసం కలెక్టరు ప్రత్యేక చొరవ తీసుకుని "బంగారు బాల్యం" కార్యక్రమాన్ని రూపొందించారని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలపై సమాజంలో చర్చ ప్రారంభమైందని, దీనిని మరింత ముందుకు తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తరపున రూపొందించే ప్రతి పోస్టరులోనూ బంగారు బాల్యం గురించి తెలియచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బాలికల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని మంత్రి అన్నారు. మహిళా సాధికారతతో అరోగ్యకరమైన కుటుంబం ఏర్పడుతుందని, దీనికి విద్యే ప్రధాన ఆధారమని అయన చెప్పారు. ఇప్పటికి స్వయం సహాయక సంఘాలలో ఉన్న మహిళలు ఆర్ధిక సాధికారత సాధించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర బ్యూరో - ఒంగోలు : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఐఏయస్ మరియు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చెప్పారు. జిల్లా స్థాయి వేడుకలు జరిగే పోలీసు పరేడ్ గ్రౌండ్లో ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్ధిష్ట సమయం ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ వేడుకలలో పాల్గొనేందుకు

మిగతా 2 లో ...

నయన మనోహరంగా 'శ్రీ శంకర విజయం'

2లో

బ్యాంకు ఖాతాల్లో పింఛన్

- దివ్యాంగ విద్యార్థులకు అండగా ఉంటాం
- మంత్రి బాలవీరాంజనేయస్వామి భరోసా

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : దివ్యాంగుల వసతి గృహాల్లో ఉన్న పిల్లలకు వారి ఖాతాలోనే పెన్షన్ వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు అన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు పెన్షన్లు వారి ఖాతాలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బాపట్ల నియోజకవర్గం వెదుళ్లపల్లిలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను మంత్రి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో దివ్యాంగుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ పూర్తిగా మంచంలో

ఉన్న దివ్యాంగులకు రూ.15 వేల పెన్షన్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. బాపట్ల ప్రభుత్వ బధిరులు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వ బధిరులు ఆశ్రమ పాఠశాలలో

మిగతా 2 లో ...

నేర నియంత్రణలో సీసీ కెమేరాల పాత్ర కీలకం

- డీజీపీ ద్వారకా తిరుమలరావు
- ఇంటిగ్రేటెడ్ కమాండ్ వ్యవస్థను డీజీపీచే ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : నేరాల నియంత్రణలో సీసీ కెమేరాల పాత్ర కీలకమని ఇవి ఏర్పాటు చేసుకునే వారికి పోలీస్ శాఖ సహకారం అందిస్తుందని రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌ను రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుమలరావు తనిఖీ చేసి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని ఉపయోగించుకుంటూ భవిష్యత్తులో నేరాలు, అవాంఛనీయ ఘటనలు జరగడానికి వీలు లేకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి అత్యాధునిక పరిజ్ఞానంతో టూ వే కమ్యూనికేషన్ విధానంతో చీరాల

పట్టణంలో 150 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. చీరాల నియోజకవర్గంలో తీర ప్రాంతమైన ఓడరేవు నుండి పొట్టి సుబ్బయ్య పాలెం వరకు 30, సముద్రానికి ప్రధాన రాకపోకల మార్గాలలో 30 సీసీ కెమెరాలను మొత్తం 210 సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందన్నారు. ఈ సీసీ కెమెరాలన్నీటిని అనుసంధానం చేసి చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. 25 మ్యానుఫ్యాక్‌లు, ఒక డ్రోన్,ఎల్ఈడి మానిటర్ లు, రిపీటర్ వ్యవస్థ,ప్రతి కెమెరా వద్ద కూడా పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం పెట్టడం ద్వారా ఈ వ్యవస్థలన్నిటిని ఒక తాటి మీదకు తీసుకువచ్చి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా కమాండ్ కంట్రోల్ భవనం నుండి నేరుగా ఆదేశాలు జరిచెయ్యవచ్చునన్నారు. ఈ వ్యవస్థ వలన నేర నియంత్రణ చేయవచ్చని నేర పరిశోధనలు కూడా ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యంగా సముద్ర

మిగతా 2 లో ...

ఉపాధి హామీ పథకంపై కలెక్టర్ ఆదేశాలకు కృతజ్ఞతలు

వ్య.కా.స రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకట్రావు

8లో

బ్యాంకు ఖాతాల్లో పింఛన్

(మొదటిపేజీ తరువాయి)

మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ బధిరులు పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ బధిరుల పాఠశాల నుండి బాలుర వసతి గృహానికి వెళ్లే దారిలో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మగ్గం వర్క్,కంప్యూటర్, శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రభుత్వ పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు స్కూలు పుస్తకాలు, దుస్తులు అన్నీ కూడా అందజేస్తామన్నారు. బధిరుల ఆశ్రమ పాఠశాలల్లో సిబ్బంది కొరత లేకుండా ఏర్పాటు చేస్తామన్నారు. బధిరుల ఆశ్రమ పాఠశాలలో సీట్లు శాతం పెంచి బలోపేతం చేయడానికి తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో విశాఖపట్నంలో 200 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వ నిధులతో పారా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు. రాష్ట్రంలోని వసతి గృహాల విద్యార్థులకు క్రీడలపై శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో క్రీడలో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహిస్తా మన్నారు. బాపట్ల బధిరుల ఆశ్రమ పాఠశాలలో బాలుర వసతి గృహంలో పిల్లలకు అవసరమైన ఇనుప మంచాలను డైనింగ్ హాల్లో విద్యార్థులు భోజనాలు చేయడానికి అవసరమైన టేబుల్లు, కుర్చీలను స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందిస్తారని మంత్రి తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు వసతుల పై పేపర్ మీద వ్రాసి ఇచ్చిన పేపర్లను మంత్రి పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో వసతులపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ , బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజదిబోరా, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

వీక్షించేందుకు వచ్చే వారి హోదాను, సంఖ్యను దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ జాగిలాలు డెమో విన్యాసాలను తిలకించారు. మరియు డ్రోన్ కెమెరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని, అతిథులకు సీట్ల కేటాయింపు, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారికి త్రాగునీరు, ఇతర స్నాక్స్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ గారు చెప్పారు. ఆయా శాఖల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను తెలియజేసేలా స్టాల్స్ ఉండాలని, ఈ దిశగా వీటి ఏర్పాట్ల విషయంలో శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ గారు స్పష్టం చేశారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు తెలియచేసారు. ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీల వెంట జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, అడిషనల్ (ఎస్పీ అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, డీ.ఆర్.ఓ బి చిన్న ఓబులేసు ఉన్నారు.

నారాయణ విద్యాసంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - కనిగిరి: విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న నారాయణ విద్యాసంస్థల పై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్ అన్నారు. గురువారం అనంతపురంలో ఇంటర్మీడియట్ చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మరణించడం విద్యార్థుల్లోకాన్ని కలచివేస్తుందని పవన్ కళ్యాణ్ బాధను వ్యక్తపరిచారు. ఈ రాష్ట్రంలో నారాయణ విద్యాసంస్థలు ఫీజులను విచ్చలవిడిగా దోచుకుంటుంది. ఫీజులను దోచుకుంటూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్న ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. నారాయణ విద్యాసంస్థలకు మరింత చేదోడు వాదోడుగా నిలుస్తుంది అని మండిపడ్డారు. విద్యార్థులపై మానసిక ఆర్థిక ఒత్తిడిని నారాయణ విద్యాసంస్థలు రోజురోజుకీ విపరీతంగా పెంచుతా ఉన్నాయి. తల్లిదండ్రులు కూడా ఇప్పటికైనా తెలుసుకొని కార్పొరేట్ మాయలో పడకుండా వారు పెట్టే ఒత్తిడికి లోను కాకుండా పిల్లలకు స్వేచ్ఛపూరిత వాతావరణంలో విద్యను అభ్యసించగలిగే విద్యాసంస్థల్లోనే చేర్పించాలని ఆయన అన్నారు. నారాయణ విద్యాసంస్థల చైర్మన్ నారాయణ మినిస్టర్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థలను నిర్వహిస్తున్న నిర్వాహకులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి గూడూరు సురేష్ మండల కన్వీనర్ సయ్యద్ ఇఫ్రాజ్ తాహిద్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట సుబ్బారావు పాల్గొన్నారు.

నయన మనోహరంగా ‘శ్రీ శంకర విజయం’

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి పివిఆర్ మున్సిపల్ గ్రౌండ్స్ ఆవరణలో శ్రీ నళినీ ప్రియా కూచిపూడి నృత్య నికేతన్ ఆధ్వర్యంలో, యస్.వి. శివకుమారినృత్య దర్శకత్వంలో ప్రదర్శించిన శ్రీ శంకర విజయం ప్రేక్షకులను విశేషంగా అలరించింది. ఈ నృత్య రూపకాన్ని నెమ్మాని సీతారామమూర్తి రచించగా, శాంతి, జే.బాలార్క సంగీతం అందించారు. ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు సారధ్యంలో కళాకారులను ఘనంగా సన్మానించారు. కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి అన్నమనేని ప్రసాద్, ఈపూరు శివప్రసాద్ కలపరిషత్ కో-ఆర్డినేటర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇటువంటి వాటి వల్ల యువతలో

ఉన్నత సాంస్కృతిక విలువలు ఏర్పడతాయన్నారు. ఈ నృత్య రూపకంలో జగద్గురు శంకరాచార్య స్వామి వారి జీవితాన్ని సంపూర్ణంగా కళాకారుల ప్రదర్శించడం విశేషం. స్వామివారు కాలడిలో జన్మించినది మొదలు, కనకధారా స్తోత్రం చేయడం, సన్యాసం స్వీకరించడం, గోవిందపాదుల వారి శిష్యులుగా మారడం, వివిధ ప్రకరణ గ్రంథాలు, వేదాంత భాష్యాలు, స్తోత్రాలు అందించటం మొదలైనటువంటి సవివరంగా తెలిపారు. మూఢ భక్తిని ఖండించి, సనాతన ధర్మంలోని శాంతియుతమైన కర్మ, జ్ఞాన సిద్ధాంతాలను ప్రబోధించి అహం బ్రహ్మోస్మి అంటూ మానవుడే మహనీయుడని చాటిన జగద్గురు శంకరాచార్యుల వారి ప్రభావంతో... ఆనాటి.... సమాజం ఏ విధంగా పరివర్తన చెందిందో రూపకం స్పష్టంగా తెలియజేసింది. ప్రధానంగా శంకరాచార్య స్వామి వారు వివిధ సిద్ధాంతాలను ఖండించి, షణ్మత స్థాపన చేసి అద్వైతభేరిని భారతదేశవ్యాప్తం చేసిన వైనాలను చక్కగా తెలిపారు. చివరిగా స్వామి వారు కాశ్మీర దేశంలో సర్వజ్ఞ పీఠం అధిష్టించడం. భారతదేశానికి నాలుగు దిక్కుల పీఠాలను ఏర్పాటు చేయడం మొదలైన అంశాలను సవివరంగా ప్రస్తావించారు. అనుగుణంగా. సాంకేతికతను వాడుకోవడం ఈ రూపకం ప్రత్యేకత.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక రాజు పారామెడికల్ కాలేజీలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి. స్వరూపరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. బాలికలకు తమ హక్కుల పట్ల అవగాహన కల్పించడానికి, లింగ వివక్షను రూపుమాపడానికి, మహిళా సాధికారత కోసము పోరాటం అనేవి బాలిక దినోత్సవ లక్ష్యాలు అన్నారు. మనదేశంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తొలిసారిగా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజుని పురస్కరించుకొని జనవరి 24వ తేదీని జాతీయ బాలిక దినోత్సవంగా జరుపుతారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న, నేటికీ ఆ లక్ష్యం సాధించలేకపోవడం గమనార్హం అన్నారు. మనదేశంలో ఆడపిల్లలు అనేక వివక్షతలు ఎదుర్కొంటున్నారు. ఎన్నో చట్టాలు ఉన్న రక్షణ కల్పించలేకపోవడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో అమ్మాయిలకు కనీసము టాయిలెట్ లేని పాఠశాలలు కోకొల్లలని గణాంకాలు చెబుతున్నాయి. పేదరికం కారణంగా చాలామంది అమ్మాయిలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్నారు. చిన్నతనములోనే అమ్మాయిలు బాల కార్మికులుగా మారిపోతున్నారన్నారు. ఇంటి పనుల్లో, కుటుంబ పోషణకై పని మనుషులుగా మారిపోతున్నారన్నారు. అసంఘటిత రంగంలో, భవన నిర్మాణంలో ఇటుక బట్టీలలో ఎక్కువగా అమ్మాయిలు పనిచేస్తున్నారన్నారు. ఫోక్సో చట్టం, బాలికా సంరక్షణ చట్టాలు ఎన్ని ఉన్నా నేటికీ ప్రతిరోజు పదుల సంఖ్యలో బాలికలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. బాలిక సాధికారత వస్తేనే మహిళా సాధికారత వస్తుందని దానికి విద్య ఏకైక మార్గము అన్నారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతము చేయడంలో బాలికల పాత్ర ఉందని అందరూ గ్రహించాలన్నారు. భారతదేశ అభివృద్ధి బాలికల అభ్యున్నతిపై ఆధారపడిందన్నారు.

సీసీ కెమేరాల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

తీర ప్రాంతంలో యాత్రికులకు మరింత రక్షణ ఇవ్వ వచ్చన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష కెమెరాలను అమర్చాలనే ఉద్దేశంతో ముందడుగు వేస్తున్నామని, ఇటీవల 1150 కెమెరాలను విజయవాడ పట్టణంలో అమర్చడం జరిగిందన్నారు. నేర నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించు కుంటూ నేర నియంత్రణ చేస్తున్నామని టెక్నాలజీని బాగా వినియోగించు కుంటున్నామన్నారు. ఎక్కడ నేరం జరిగిన సమాచారం వెంటనే పోలీసులకు తెలిసిపోతుందని,ఇటీవల సూర్యలంక తీర ప్రాంతంలో కార్తీక మాసంలో డ్రోన్ల సహాయంతో సముద్రంలో మునిగిపోతున్న వారిని గుర్తించి గజ ఈతగాళ్లు, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ముగ్గురు భక్తుల ప్రాణాలను కాపాడగలిగారన్నారు.. విజయవాడ హాస్పటల్లో ఒక పాపను ఎత్తు కెళ్లడం జరిగిందని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే ఆ కేసును గంటల వ్యవధిలోనే ఛేదించామన్నారు.

డ్రోన్‌లు, సీసీ కెమేరాలు, బాడీ ఓన్ కెమేరాలు ఇతర సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల పట్టణంలో ఇటువంటి అధునాతన వ్యవస్థ అందుబాటులోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని, పెద్దపెద్ద నగరాలలో ఉన్న ఇటువంటి వ్యవస్థ అందుబాటులోకి రావడం వలన చీరాల నియోజకవర్గంలో నేరాల తీవ్రత తగ్గుతుందని దొంగలు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి ఆట కట్టించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజి ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

26న రైతుల ర్యాలీ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కేంద్రప్రభుత్వ విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26వతేదీ ఒంగోలులో తలపెట్టిన మోటార్ సైకిల్స్, ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతిబాబు పేర్కొన్నారు. శుక్రవారం నాగులుప్పలపాడులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే

అన్నదాతల పట్ల నిరంకుశంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. గత ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమం ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి రైతులకు క్షమాణ చెప్పి వ్యవసాయ వ్యతిరేకంగా తెచ్చిన నల్ల చట్టాలను రద్దు చేస్తూ వ్రాతపూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికి తీసిన రోటరీ క్లబ్

విశాలాంధ్ర-చీమకుర్తి : రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో శుక్రవారం చెరుకూరి వెంకటేశ్వర్లు ఇండోర్ స్టేడియం నందు 8 9 10 తరగతిలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, మొదలైన అంశాలపై బాలోత్సవ కార్యక్రమంలో భాగంగా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 432 మంది పాల్గొన్నారు. వకృత్వంలో సామాజిక మాధ్యమాలు విద్యార్థులపై ప్రభావం అనే అంశంపై, వ్యాసరచన దేశాభివృద్ధిలో మహిళల ప్రాధాన్యత ఎదురవుతున్న సవాళ్లు వాటి పరిష్కారాలు అనే అంశంపై, చిత్రలేఖనం గ్రామీణ జీవనం అనే దానిపై ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు చెరుకూరి రఘు కిరణ్ ప్రస్తుత అధ్యక్షులు కడప రామకృష్ణ కార్యదర్శి కందుకూరి సుధాకర్ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. ఈ నిర్వహణలో ఎక్స్ సెక్రెటరీ అదుసుమల్లి శ్రీనివాసరావు, అంబటి వీరారెడ్డి, పరాంకుశం శ్రీనివాసమూర్తి, మాజీ అధ్యక్షులు పోకూరి రామకృష్ణారెడ్డి, గొల్లపూడి వెంకట్రావు, యడ్లపల్లి రామబ్రహ్మం, సభ్యులు పి.ఆదినారాయణ, నాగళ్ళ సత్యం, వాసి వెంకటేశ్వర్లు, వకృత్వం పోటీలకు జడ్జిగా నాగళ్ల ఫణి కుమార్ శర్మ, చిత్రలేఖనంకు తాటికొండ వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో పోకూరి ఆంజనేయులు, గంగా రేవంత్, పల్లాల రమేష్,పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలను విద్యార్థులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు రక్షణచట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : రజక వృత్తిదారులకు సామాజిక రక్షణచట్టం అమలుచేయాలని కోరుతూ శుక్రవారం పెదచెర్లోపల్లి మండల కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ వెంగళయపల్లి మాజీ సర్పంచి కోమటిగుంట్ల వీరయ్య అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు టి.రాము ప్రధానకార్యదర్శి రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ బీసీలలో మరీ వెనుకబడ్డ కులాలలో రజక వృత్తిదారులే ఉన్నారని వారికోసం ఏ ప్రభుత్వం వారికి చేయూతను అందించటం లేదని తద్వారా జీవనోపాధి లేక గ్రామాల్లో అంటిపెట్టుకొని చాలీచాలని కూలి బతుకులతో బతుకుతున్నారని ప్రభుత్వపరంగా కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు లబ్ధిదారులను పెంచి ఆదుకోవాలని రజక లాండ్రీషాపుయజమానులకు నెలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటిని నిర్మించాలని వ్యవసాయ సాగు భూమి ప్రతి ఒక్క కుటుంబానికి రెండు ఎకరాలు చొప్పున ఇవ్వాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకునికి పెన్షన్ మంజూరు చేయాలని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో పెదచెర్లోపల్లి మండలాన్ని

కూడా చేర్చి కార్మిక కర్షక రైతన్నను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బాల చెన్నయ్య మరిపూడి మండలం గార్లపేట రజక వృత్తిదారులసంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య లక్ష్మీనరసింహ రజక సొసైటీ అధ్యక్షులు గుంటూరు లింగన్నపాలెం చందలూరు మల్లికార్జున శంకరాపురం తిరుపాలు నేరేడపల్లి చీమలదిన్నె మాలకొండయ్య సిహెచ్ మల్లికార్జున కే ప్రసాద్ రజక వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తుకు బాట వేసుకోవాలి

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలో అధికారులంతా మహిళలే అని, బాగా చదువుకోవటంతో వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకుని బాగా చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాట వేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి మమత తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం శుక్రవారం జరిగింది. సుభాషిణి మాట్లాడుతూ బాలికలు నేటి సమాజం పట్ల అవగాహన పెంచుకుని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బాల్య వివాహాలు చేసుకోవద్దని, మీ పెద్దలు ఎవరైనా బాల్య వివాహాలు చేస్తుంటే తమకు తెలిపాలని మహిళా పోలీస్ శిరీషా తెలిపారు. చిన్న వయస్సులో పెళ్లి చేసుకుని పిల్లలను కంటే రక్త హీనతతో శిశు మరణాలు జరుగుతాయని ఏఎన్ఎం లీలాబాయి తెలిపారు. ఆడ బిడ్డలను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం,

ఎదగనిద్దాం అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఏ.జయమణి, ఝాన్సీరాణి, నరసమ్మ, ఏఎన్ఎం లీలాబాయి, లలితకుమారి, లీలాకుమారి, నిర్మల, నసీమా సుల్తానా, ఆశాకార్యకర్త నాగేంద్రమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

విశాలాంధ్ర-పీసీపల్లి : అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ సీహెచ్ ఉష పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాలికల అభ్యున్నతికి పాటుపడాలని వారి హక్కులను రక్షించేలా కృషి చేయాలన్నారు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అనార్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ అంతర్జాతీయ బాలిక

దినోత్సవం ప్రకటించిందని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా స్త్రీలకు ఉపాధి అవకాశాలు ఉన్నందున విద్యార్థినిలు ఉన్నత చదువుల్లో పోటీపడాలని లింగ వివక్షతను నిర్మూలించి బాలికలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పేదరికం శిశు మరణాలపై పోరాడేందుకు గర్భిణీ స్త్రీలందరికి ప్రసవానంతరం సంరక్షణ అవసరమని బాలికలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం అనేక నియమాలను రూపొందించి భవిష్యత్తును మెరుగుపరుస్తుందని అన్నారు. అనంతరం బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం అంటూ నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిహెచ్సి వైద్యురాలు మంజుల మాట్లాడుతూ ఆడపిల్లని పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అనే అంశాలపై బాలికలకు వివరించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ ఉష పీహెచ్సీ వైద్యురాలు మంజుల, మండల విద్యాశాఖ అధికారి ఆర్ శ్రీనివాసులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ సుజాత పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

ఎస్సీ, బీసీ హాస్టల్స్ ఎంపీడీవో తనిఖీ

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని ఎస్సీ, బిసి హాస్టల్స్‌ను ఎంపీడీవో బి.సురేష్ శుక్రవారం తనిఖీ చేశారు. హాస్టల్స్‌లో విద్యార్థుల హాజరును వంటగది, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులను అడిగి మెనూ వివరాలను తెలుసు కున్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అంది

స్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత చదువులతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎంపీడీవో సురేష్ ఆకాంక్షించారు. తదుపరి పట్టణంలో పారిశుద్ధ్యమును పరిశీలించారు. అనంతరం దూబగుంట సచివాలయంను ఎంపీడీవో సురేష్ సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని, పౌర సేవలు త్వరితగతిన అందించాలని, సర్వేలపై విధి విధానాలు లో సిబ్బందికి సూచనలు చేశారు.

చదువు మూడో నేత్రం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : చదువు అనేది మూడో నేత్రమని స్థానిక ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి దోర్నాల మండల ఏపీఎం దర్శనం పోలయ్య అధ్యక్షత వహించారు. ఎర్రగొండపాలెం ఏరియా కోఆర్డినేటర్ డి.దానం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అక్షరాస్యత వైపు మళ్లీ తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. వయోజన విద్య సూపర్వైజర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు ఉల్లాస్ ప్రోగ్రాం గురించి వివరించారు. అనంతరం ఎడవల్లి పంచాయతీ, రామచంద్ర కోట పంచాయతీలకు సంబంధించి విద్య స్వచ్ఛంద కార్యకర్తలకు పుస్తకాలు పెన్సిల్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ మండల సమైక్య ఓబి మెంబర్లు సిబ్బంది పాల్గొన్నారు.

పరిటాల రవికి ఘన నివాళులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు: మాజీ మంత్రి పరిటాల రవి పేదల పెన్నిధి వారు పేదలకు అందించిన సేవలు మరువరానివని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు అన్నారు. స్థానిక మండల టీడీపీ కార్యాలయం నందు మాజీ మంత్రి పరిటాల రవి 20వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో పరిటాల రవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హరిబాబు మాట్లాడుతూ పరిటాల రవి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకుడని పేదలకు అండ దండలుగా నిలిచి విస్తృత సేవలు అందించారని కొనియాడారు. టిడిపి నాయకులు సాదినేని శ్రీరామమూర్తి చిట్టంశెట్టి శ్రీనివాసరావు బొడ్డు శంకర్ పాడిబండ్ల కుబేంద్రరావు పావులూరి నారాయణ స్వామి చౌదరి చెరుకూరి వెంకట సుబ్బయ్య రావుల సుబ్బారావు కామేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సాయి శ్రీవాణి శృతి లోహిత సిరి చందన అమృత రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడి శుక్రవారం కే వనజ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27 నుండి 29 వరకు అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఈటి తిరుమలశెట్టి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఓబుల్ పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు డివిఎల్ నరసింహారావు పాఠశాల సిబ్బంది మరియు హాకీ క్లబ్ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.

టీడీపీ నాయకుడు అల్లూరయ్య మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని హనుమంతాపురం పంచాయతీ నారాయపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నల్లబోతుల అల్లూరయ్య గురువారం అర్ధరాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అక్కడికి చేరుకొని అల్లూరయ్య పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 25 | జనవరి | 2025

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని చోళ్ళవీడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఒక లక్ష్యంతో చదివి అత్యధిక మార్కులు సాధించాలి అని అన్నారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో చదువుకోని తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాగర్ పైప్ లైన్‌కు మరమ్మతులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : రక్షత మంచినీటి పథకం ద్వారా గ్రామాలకు అందుతున్న సాగర్ జలాల ప్రజల దావత్తులు తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది ప్రస్తుతం ఆ పైప్ లైన్‌కి లీక్ పడి నీరు వృధాగా పోతుండటంతో సాగర్ నీరు గ్రామాలకు చేరందుకు అంతరాయం ఏర్పడుతున్నందున వెలిగండ్ల గ్రామ ప్రజలు సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు దృష్టికి తీసుకురావడంతో స్పందించి ఆయన వెంటనే హుటాహుటిన పైపులైను మరమ్మతులు చేసి లీకులు నివారించారు. ఈ క్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు పైపులైన్లో లీకుల నివారణకు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. కేటిఎల్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

సలనూతలలో ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని సలనూతల గ్రామంలో శుక్రవారం గొట్లగట్టు పశువైద్యాధికారిని వి.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారిని డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ శిబిరంలో 610 గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు తాపించడం జరిగిందని, 5 గేదెలకు చూడు పరీక్షలు 7 గేదెలకు కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్లు చేశామని అనారోగ్యం తో ఉన్న వాటికి మందులు పంపిణీ చేశామన్నారు. గేదెలకు చలికాలంలో వచ్చే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పోషకులకు వివరించారు. మేకలలో బొబ్బ వ్యాధికికి టీకాలు వేయించుకోవాలని కాపరులకు సూచించారు. టిడిపి గ్రామ అధ్యక్షుడు చింతం కొండయ్య, నాయకులు, విడగొట్టు బాలాంజనేయులు, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వరలక్ష్మి, పశువైద్య సహాయకులుమెగా వత్ శివాజీ నాయక్, బి.శ్రీనివాసులు ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వర్ రెడ్డి పోషకులు పశువులు పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజ స్వామి గ్రామోత్సవం

విశాలాంధ్ర-దొనకొండ: శ్రీవీర బ్రహ్మేంద్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి గ్రామోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో వీధుల్లో త్యాగరాజ పటంతో భజంత్రీలు, మేళ తాళాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సహా పంక్తి భోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఇడమకంటి మస్తానయ్య, కార్యదర్శి గుడిపాటి నాసరయ్య, పలు గ్రామాల నుండి నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

టీడీపీ నేతలు పువ్వాడి, యారవ

విశాలాంధ్ర-పామూరు : బాలికలు అన్ని రంగాలలో రాణించాలని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 24వ జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు ప్రిన్సిపాల్ కే.సృజన అధ్యక్షతన స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన యారవ శ్రీనివాసులు, పువ్వాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగు అని, విద్యార్థినులు సరోజినీ నాయుడు సావిత్రిబాయి పూలే లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం బేటి బచావో- భేటీ హటావో అనే పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జనాభా పెరుగుదలలో పురుషులకంటే మహిళలు తక్కువగా ఉన్నట్లు తేలిందన్నారు. ఇది భావితరాలకు ప్రమాదం అన్నారు .బాలికల అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక పథకాలను ప్రవేశపెట్టారని ఆ పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ, అంగన్వాడి కార్యకర్తలు, షేక్ రమీజా, టీ.అమల, డి.భాగ్యం, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉల్లాస్ పోస్టర్స్, పుస్తకాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల కేంద్రమైన వెలిగండ్ల వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్స్ బుక్స్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మండలంలో చదువురాని డ్వాక్రా మహిళలకు ఉచితంగా విద్యను నేర్పించడమే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించు కొని చదువురాని డ్వాక్ర మహిళలు చదువు నేర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన బుక్స్‌ని పోస్టర్స్‌ని ఎంపీడీవో చేతుల మీదుగా ఆవిష్కరించారు. వెలుగు ఏపిఎం జీవరత్నం, ఉల్లాస్ ప్రోగ్రాం సూపర్వైజర్ గాయం వెంకటరెడ్డి, వెలుగు సీసీలు అచ్చయ్య, శీను కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

డిపో మేనేజర్ నరసింహులు

విశాలాంధ్ర-మార్కాపురం : డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ నరసింహులు ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ డిపోలో రోడ్డు సేఫ్టీ పై డ్రైవర్లతో గేట్ మీటింగ్ కార్యక్రమం జరిగింది. డిపో మేనేజర్ ఏ.నరసింహులు మాట్లాడుతూ బస్సులో ఎక్కిన ప్రయాణికులను తమ గమ్యస్థానాల వరకు భద్రంగా తీసుకుపోవాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని అన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్ రూల్స్ అనుగుణంగా వాహనాలను నడపాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం అనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, ఈ నమ్మకాన్ని మరింత పెంపొందించే విధంగా మన సంస్థ ఉద్యోగులు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉసల్లపల్లిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ మొక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు, మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఉమ్మనపల్లి పంచాయతీ నందు ఉసళ్ళపల్లి ఎస్సీ పాలెంలో సిసి రోడ్డు మంజూరు చేయించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా సీసీ రోడ్డుకు టెంకాయ కొట్టి భూమి పూజ చేసి ప్రారంభోత్సవం చేశారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మండలంలో మరెన్నో పనులు చేపడతామని వారు తెలిపారు. అలానే రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 4500 కోట్లతో 30 వేల పనులు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు యలానాటి చిన్న కోటయ్య, యలనాటి బలరాం, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

26న ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 26న ఒంగోలులో జరుగు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ప్రకాశం జిల్లా 16వ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గుజ్జులు ఎలమందరెడ్డి భవన్‌లో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959లో ఏర్పడిన అఖిల భారత యువజన సంఘం నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘన చరిత్ర. ఏఐవైఎఫ్‌కు ఉందన్నారు. యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే హక్కు రాజ్యాంగంలో పొందుపరిచినప్పటికీ అమలు చేయుటలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎన్నికలలో యువకులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలన్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులో మల్లయ లింగం భవన్ జరుగు ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు, ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు ఎంఎల్ నారాయణ, ఆర్ వెంకట్రావు హాజరవుతారని, ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు సవాళ్లను అధిగమించాలి

తహసీల్దార్ రవి నాయక్

విశాలాంధ్ర - బల్లికురవ : ఆధునిక యుగంలో నేటి తరం ఆడపిల్లలు తమ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తూ ఉన్నత చదువులు చదువుకొని తమ గళం వినిపించిన రోజున మరింత మెరుగైన సమాజం సాధ్యమవుతుందనీ తహసీల్దార్ రవి నాయక్ అన్నారు.శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఐసీడీఎస్,ఎంవీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలలో విజ్ఞానం పెంపొందించడం కోసం తమని తాము రక్షించుకోవడం కోసం ఎప్పటికప్పుడు విభిన్న శైలిలో అవగాహన కనిపిస్తున్నారన్నారు. ఎంపీడీవో కుసుమకుమారి మాట్లాడుతూ

తల్లిదండ్రులు బాల్య వివాహాలు చెయ్యకుండా బాలికలను విద్య ప్రోత్సహించి స్కూలుకు పంపించాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు ఆడపిల్ల తల్లిదండ్రులకు అవ గాహన కల్పించవలసిన బాధ్యత అందరిపైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రహర్ష, ఈవోపీఆర్డి సుమతి,ఎంవి ఫౌండేషన్ మండల బాధ్యులు హరిహరరెడ్డి, గుంటుపల్లి వైద్యాధికారి రవితేజ పాల్గొన్నారు.

26న మద్యం షాపులు బంద్

విశాలాంధ్ర - అద్దంకి : ఈనెల 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అద్దంకి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాలను బంద్ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఏ.భవానీ శుక్రవారం తెలిపారు.సిఐ మాట్లాడుతూ రిపబ్లిక్ డే సందర్భంగా శనివారం రాత్రి 10 గంటల తరువాత సర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాలకు సీలు వేసి మరల సోమవారం ఉదయం 10 గంటల తర్వాత ఓపెన్ చేస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించి మద్యం విక్రయాలు జరిపితే సంబంధిత మద్యం దుకాణాలపై కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

కాల్వలో పడి వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర - అద్దంకి : కాలువల పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శుక్రవారం అద్దంకిలో జరిగింది. వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీరాంనగర్ ఎస్టీ కాలనీకి చెందిన ఆర్.కోటి రత్నం(72) తన ఇంటి సమీపంలో ఉన్న భవనాసి కాల్వలో జారిపడి మృతి చెందినట్లు తెలిపారు.ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించి శవ పంచనామా కోసం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించా రు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఉచిత పశువైద్యశిబిరం

విశాలాంధ్ర - కారంచేడు : పశుసంవర్ధక శాఖ,రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్తంగా కలిసి కారంచేడు మండలం ఆదిపూడి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు రమేష్,డాక్టర్ భాగ్యరాజు 40గేదెలకు చూడు పరీక్ష,20 గేదెలకు సాధారణ వైద్యం,25 దూడలకు సాధారణ వైద్యం నట్టల నివారణ మందులు,గేదెలకు 30 గర్భకోసవ్యాధులకు చికిత్సకు ఇంజక్షన్లు చేసి మందులు ఇచ్చారు.అంతేకాకుండా 200 గొర్రెలకు మేకలకు వాతపు ముందు ఇచ్చారు.కార్యక్రమంలో రైతులు,గోపాలమిత్ర కోటి బ్రాహ్మం,రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి పి.రత్నకుమార్ పాల్గొన్నారు.రిలయన్స్ ఫౌండేషన్ ఒకరోజు ఉచిత వైద్య శిబిరమునకు మందులను తెచ్చి ఇచ్చారు.అంతేకాకుండా రిలయన్స్ ఫౌండేషన్ సేవలను వినియోగించుట కొరకు రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 18004198800కు కాల్ చేసి రైతులు తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

పడదూడల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పశుపోషకులు అందరూ పడదూడల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ అన్నారు.మండలంలోని గరువుపాలెం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ, పశు వైద్య సిబ్బంది పాల్గొని పశువులకు,దూడలకు,గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చలికాలంలో గేదలు, పడదూడలు ఎక్కువగా ఎదకు వస్తాయని వాటిని ఈ సమయంలో కట్టిస్తే త్వరగా చూడి నిలబడుతుందని చెప్పారు.పెయ్యి దూడలకు వీర్యం స్థానిక పశు వైద్యశాలల్లో అందుబాటులో ఉందన్నారు.బహువార్షిక పశుగ్రాసాల సాగును పశు పోషకులు ప్రోత్సహించాలని సూచించారు. గ్రామ సంఘం డైరీ ప్రెసిడెంట్ కొలసాని లక్ష్మీ ప్రసాద్, పశుపోషకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలికలకు విద్యా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహిచారు. జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి పెన్ను,ప్యాడ్,నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు బాపట్ల పట్టణం చిల్లరగొల్లపాలెం స్పెషల్ మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో బాలికలకు ప్యాడ్, పెన్ను,నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. బాలికలు విద్యను హక్కుగా పొందడం ద్వారానే కుటుంబం సమాజం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందన్నారు. సావిత్రి బాయి ఫూలే షేక్ ఫాతిమా రమాబాయి అంబేద్కర్ జీవితాలను బాలికలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విద్యా పోరాటమే నేటి మహిళలకు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం లభించ ౕటానికి ప్రదాన కారణమని పేర్కొన్నారు. బాలికలు సామాజిక కట్టుబాట్లను విడనాడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ,బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొచ్చర్ల వినయ్ రాజు,పాఠశాల హెడ్ మాస్టర్ నున్నం సురేష్ బాబు,ఉపాధ్యాయులు సయ్యద్, షాజియా, జి.శిరీష,కాగిత సుందరదాసు, బాలికలకు జాతీయ బాలిక దినోత్సవ విశిష్టతను తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాలకు చెందిన బాలికలు పాల్గొన్నారు.

పఠాన్ రాజేష్‌ను సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వెటర్న్ క్రీడాకారులు,పఠాన్ రాజేష్‌ను అంజుమన్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. పట్టణంలోని అంజుమన్ మసీదు ప్రాంగణంలో డిఆర్‌యుసిసి సభ్యుడు మాస్టర్ అథ్లెట్ క్రీడాకారులను సన్మానించడం సంతోషంగా ఉందని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం తెలిపారు.అనేక సంవత్సరాలుగా వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న పోటీల్లో బాపట్ల తరఫున అబ్దుల్ నజీర్, షేక్ ఇమంలు అనేక పతకాలు సాధించి బాపట్లకు గర్వకారణంగా నిలిచారన్నారు.అదేవిధంగా గుంటూరు రైల్వే డివిజన్ సభ్యుడిగా ఎంపికైన పఠాన్ రాజేష్‌ను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు.రైల్వే డివిజన్ సభ్యుడుగా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నాన న్నారు. త్వరలో జరిగే నేషనల్ అథ్లెట్ మీటిలో నజీర్ ఇమాములు మంచి ప్రతిభ కనబరిచాలని ఆయన కోరారు. అంజుమన్ కమిటీ సభ్యులు మత పెద్దలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ బాలికల దినోత్సవంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - యద్దనపూడి : అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండలంలోని యద్దనపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా యద్దనపూడి ప్రభుత్వ వైద్యశాల సిహెచ్‌ఓ టీవీఎస ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం,విద్య సామాజిక ఎదుగుదల గురించి వివరించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజాత, ఏఎన్ఎం షకీలా భాను,ఆశా వర్కర్లు వాణి, అంగన్‌వాడీలు హేమలత, దేవరాణి,విజయలక్ష్మి మేరీ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో మండలంలోని పూనూరులో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి టీడీపీ నాయకులు శంకుస్థాపన నిర్వహించారు.గ్రామంలో రూ.25 లక్షల నిధులతో సిమెంట్ రోడ్లు ప్రారంభించారు.ముడు రోడ్లు,270 మీటర్లు. ఈదల గోపయ్య బజారు,రామమందిరం బజారు,బోర్డు హైస్కూల్ రోడ్డు బజారు సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు బోయపాటి సాంబశివరావు,నీటి అధ్యక్షులు గన్నమనేని ప్రభాకరరావు,వంకాయలపాటి వెంకటేశ్వర్లు ఈదల అనిల్, తళ్లపనేని సుధాకర్,దరువూరి చౌదరి,పావులూరి రామారావు,ఈదల రవి, ఎల్లినేని తిరపతి రాయుడు,ఎల్లినేని హనుమంతరావు ప్రజలు పాల్గొన్నారు.

జింగి ఆన్లైన్ ఫుడ్ డెలివరీ సర్వీస్ యాప్ ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : ఆన్లైన్ ఫుడ్ డెలివరీ సర్వీస్ యాప్ (జింగి)ని నియోజకవర్గంలో స్థానిక పాపరాజుతోటలోని భాపనమ్మ కళ్యాణ మండపంలో శుక్రవారం ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్,ఫౌండర్ అండ్ సీఈవో కె.మురళీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా మురళి కృష్ణ మాట్లాడుతూ జింగి ఫుడ్ డెలివరీ యాప్ ఏర్పాటు చేసి అన్ని సిటీలలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని,అదేవిధంగా ఇక్కడ ఈ యాప్ ద్వారా చీరాల పట్టణంలోని అన్ని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇదే స్థాయిలో ప్రతి మండలంలో కూడా ఈ ఫుడ్ డెలివరీ యాప్ని నిర్వహిస్తామన్నారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడున్న బిజీ లైఫ్లో ఈ ఫుడ్ డెలివరీ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ యాప్ ప్రత్యేకత ఫుడ్ డెలివరీ కాకుండా,నిత్యవసర సరుకులు,మెడిసిన్,కాస్మోటిక్ ఇలా అన్ని సకాలంలో డెలివరీ చేయటం వీరి ప్రత్యేకతని ఇటువంటి యాప్ చీరాల నియోజకవర్గంలో ఏర్పాటు చేయటం ఎంతో ఆనందమని ఈ జింగి యాప్ని చీరాల ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జింగి యాప్ మేనేజర్ డి.భారతి,కె.కళ్యాణ్,ఫ్రాంచైజీస్ మేనేజర్ కొండా రవి,చీరాల శారీస్ అధినేత వలివేటి వంశీ,వేటపాలెం రోటరీ క్లబ్ అధ్యక్షులు బట్ట మోహన్‌రావు,తుపాకుల నాగేశ్వరరావు,ఎర్రం మమత, ఎర్రం సుమన్,డెలివరీ బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు పండించిన వరి పంటకు మద్దతు ధర కల్పించి సరైన సమయంలో కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులకు సూచించారు.శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ అధికారులు అనునిత్యం అందుబాటులో ఉండాలన్నారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రైతుల పండించిన పంటలు దళారులు పాలు కాకుండా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ రైతుల ఉన్నతికి కృషి చేయాలని సూచించారు గంట నమోదు ఈ క్రాప్‌బుకింగ్ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇప్పటికే 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని మరో 25 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను ఎమ్మెల్యే ఏలూరి కోరారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ భాస్కర్‌రావు,మోహన్‌రావు,శ్రీనివాసరావు,ఏవోలు అంజిరెడ్డి,మేరీయమ్మ,కిరణ్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా ప్రజల వద్దకు చేర్చాలి

విశాలాంధ్ర - మార్టూరు : ఏ అధికారి అయినా ప్రభుత్వ పథకాలను నిష్పక్షపాతంగా ప్రజలకు చేర్చినప్పుడే ఆ అధికారి ప్రజల మన్ననలు చూరగొంటారని మార్టూరు ఏవో వీరగంధం కిరణ్ కుమార్ అందుకు వంద శాతం అర్హుడని ఒంగోలు వ్యవసాయ శాఖ ఏడిఏబి ఎఫ్రాయీమ్ అన్నారు. మార్టూరు మండల వ్యవసాయశాఖ అధికారిగా కిరణ్ కుమార్ ఆరు సంవత్సరాలు పనిచేసి బదిలీపై విజిలెన్స్ శాఖకు వెళుతున్న సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.స్థానిక ఇంటూరి ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశంలో గత ప్రభుత్వ హయాంలో మార్టూరు ఏవోగా కిరణ్‌కుమార్ ఈ క్రాప్ బుకింగ్ మొదలు పంటల భీమా,రైతు భరోసా కేంద్రాల నిర్మాణం,ఎరువులు పంపిణీ తదితర అంశాలలో పారదర్శకంగా ఆయన చేసిన సేవలను ఎఫ్రాయీమ్ కొనియాడారు.కిరణ్ కుమార్ నిత్యం రైతులతో మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి తలలో నాలుకలో వ్యవహరించి రైతుల మన్ననలు పొందటం పట్ల జిల్లాలోని పలువురు ఎడిఏలు కొనియాడారు.సన్మాన గ్రహీత కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడమే తప్ప అదనంగా తాను ఏమీ చేయలేదని సమాజానికి పట్టెడు అన్నం పెట్టే రైతులకు సేవ చేయటం తన అదృష్టంగా భావించానని తన పై అధికారులు,కిందిస్థాయి సిబ్బంది సహాయ సహకారాలతో రైతులకు సేవ చేయగలిగానని అన్నారు.ఈ సందర్భంగా విజిలెన్స్ శాఖకు బదిలీపై వెళుతున్న ఏవో కిరణ్ కుమార్‌ను మార్టూరు ఏవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అంజిరెడ్డిలను వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో మార్టూరు,పర్చూరు,అద్దంకి ఏడిఏలు కె.వి శ్రీనివాసరావు, ఎన్.మోహన్రావు,ధనరాజు బాపట్ల, అద్దంకి, యద్దనపూడి, బల్లికురవ, సంతమాగులూరు,కొరిశపాడు,జే పంగులూరు ఏవోలు అనిల్,కే. వెంకటకృష్ణ,మేరమ్మ,కుమారి,లావణ్య ,శ్రీనివాసరావు,సుబ్బారెడ్డి, ఏఈవోలు,డీలర్లు,స్థానిక రైతులు పాల్గొన్నారు.

బాలికలు ఉన్నతంగా ఎదగాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : బాలికలు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ప్రజ్ఞం జడ్పీహై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొలసాని రమేష్ అన్నారు.శుక్రవారం మండలంలోని ప్రజ్ఞం జడ్పీ హై స్కూల్లో ఐసీడీఎస్ సూపర్వైజర్ బి.జ్యోతిలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అయన హాజరై మాట్లాడారు.బాలిక విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని,దేశ భవిష్యత్తు బాలికలదేనన్నారు.ప్రతి బాలిక ఒక లక్ష్యంతో చదువుకున్నప్పుడే బాలికలు సమగ్ర అభివృద్ధి చెందినట్లు అవుతుందన్నారు.బాలికలు శ్రద్ధతో, అంకితభావంతో కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.వ్యక్తిగతంగా,కుటుంబ పరంగా ఆర్థికంగా అభివృద్ధి చందాలంటే చదువు ఒకటే మార్గమని చెప్పారు.ఎమ్మెస్కే అనిత మాట్లాడుతూ బాలికలను ఎవరైనా వెంబడించిన,ఈవ్ టీజింగ్ చేసిన తల్లిదండ్రులకు లేదా పాఠశాల ఉపాధ్యాయులకు లేదా మహిళా పోలీసులకు తెలియజేయాలని చెప్పారు.సూపర్‌వైజర్ జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, బాలికలు తమను తాము రక్షించుకునేలా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఫిరోజ,అంగన్వాడీ కార్యకర్తలు,కిషోర్ బాలికలు,ఆయాలు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండ లంలోని పల్లపట్ల పంచాయతీ పట్టపువారిపాలెం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడిగా పనిచేస్తున్న డొక్కు శేషగిరి రావు (55) శుక్రవారం తెల్లవారు జామున రేపల్లెలోని తన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు. ఈయన గతంలో మండలంలోని కొమరవోలు, నిజాంపట్నం ప్రభుత్వ పాఠశాలల్లో సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మృతు నికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని మూల గుంటపాడు గ్రామం నందు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు చీమకుర్తి వెంకటేశ్వర్లు ద్వితీయ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. భాష,మించల బ్రహ్మయ్య, నక్క బ్రహ్మేశ్వరరావు, మల్లెపు రవి, గర్నెపూడి సుబ్రహ్మణ్యం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయింపు

విశాలాంధ్ర - బాపట్ల : గీత కులాలకు రిజర్వు చేసిన మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు. గీత, గౌడ కులాలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లాటరీ పద్ధతిలో స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం జరిగింది.అందులో భాగంగా జిల్లాలో 12 మద్యం దుకాణాలకు పారదర్శకంగా లాటరీ ప్రక్రియ నిర్వహించామన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పకడ్బందీగా మద్యం దుకాణాలు కేటాయించామన్నారు. గౌడ్ కులాలకు నాలుగు దుకాణాలు, గౌడ కులస్తులకు ఎనిమిది దుకాణాల చొప్పున 12 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. చీరాల టౌన్, కారంచేడు, నగరం, రేపల్లె గ్రామీణ ప్రాంతాలలో గౌడ్ కులస్తులకు మద్యం దుకాణాలు దక్కాయన్నారు. అలాగే బాపట్ల పట్టణం, రేపల్లె, అద్దంకి గ్రామీణ ప్రాంతం, అమర్తలూరు, ఇంకొల్లు, చుండూరు, జె పంగులూరు, వేటపాలెం ప్రాంతాలలో గౌడ కులాలకు దుకాణాలు దక్కాయన్నారు. జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జి. దేవదత్, బాపట్ల సహాయ ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, సంబంధిత సామాజిక వర్గాల వారు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిలో టెంపుల్ బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న బగళాముఖీ అమ్మవారి దేవస్థానమునకు వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాలయానికి వెళ్ళు మార్గము అని సూచించే సైన్ బోర్డులు వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రాంతీయ సంయుక్త కమిషనర్ తిరుపతి వారు ఇటీవల ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ఈవో జి.నరసింహమూర్తికి ఇచ్చిన ఆదేశముల ప్రకారము చందోలు గ్రామానికి ఇరు ప్రక్కల కుంచలవారిపాలెం వైపు,రెడ్డిపాలెం టోల్గేట్

దాటిన తర్వాత పర్మనెంట్‌గా సైన్ బోర్డులో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కుంచలవారిపాలెం నుండి అనేక మంది మహిళా భక్తులు పాల్గొని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.అలాగే హైవేలో అమ్మవారి ముఖద్వారపు ఆర్చి నిర్మాణం తల పెట్టాలి అని కుంచలవారిపాలెం గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో కుంచలవారిపాలెం సర్పంచ్ కుంచెల స్వామి రెడ్డి,పూజారి కుంచెల నరసారెడ్డి, డాక్టర్ త్రిపురం రవిచంద్ర రెడ్డి,వక్కలగడ్డ ప్రసాదు పిట్టు శంకర రెడ్డి, అనేకమంది మహిళలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE II ADDL FAMILY COURT, MEDCHAL-MALKAJIGIRI DISTRICT, AT: MEDCHAL.

F.C.O.P. NO 230 OF 2022

Between:
Addagada Venu Babu ...Petitioner
AND
Addagada Shravanthi ...Respondent
To,
Smt. Addaga Sravanthi, W/o. Addagada Venu Babu, D/o. Late Ndendla Ranganayakulu, Aged about 43 Years, Occ: House wife, R/o. Kaluva Center, Karamchedu Village & Post. Bapatla District, Andhra Pradesh -523168.

Please take notice that, my Client **Addagada Venu Babu,** S/o. Satyanarayana, who is the Petitioner as filed the FCOP vide No. 230 of 2022 against the Respondent for seeking divorce. As the matter stood thus, Respondent i.e., Addagada Sravanthi, W/o. Addagada Venu Babu, D/o.Late Nadendla Ranganayakulu in the above said case. Since, you the above said Respondent have been very often changing your address my client was unable to serve the notice to you in the above said matter. Thereon, on the application filed by my client, the Hon'ble Court was pleased to permitted my client to issue notice you by way of publication in the Visalaandhra Telugu daily newspaper under the process of substitute services. Therefore, you i.e., Addagada Sravanthi, Respondent is herewith take notice that, you should appear before the **Hon'ble II Addl Family Court, Medchal Malkajigiri District, at Medchal on 20-02-2025 at 10-30 a.m.** in the above said matter personally or through your advocate. Otherwise matter will be heard exparte.

BY COURT ORDER

M/S. D.KULASHEKHAR & ASSOCIATES,
ADVOCATES,
Office at : SRT-733, Sanathnagar,
Hyderabad-500018. Cell: 7730009955.

నేటి బాలికలే రేపటి నారీ శిరోమణులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : నేటి బాలికలే రేపటి నారీ శిరోమణులని యర్రగొండపాలెం ఎంఇఓ. పి.ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని కెజీబీవీ పాఠశాలలో యస్.తిరుమలదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యంఇఓ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బాలికలు బాగా చదువుకుని అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు. ఒకానొకప్పుడు గడపదాటని సంస్కృతి నుండి నేడు అంతరిక్ష యానం వరకూ కూడా మహిళలు ముందువరుసలలో వుంటున్నారు. బాల్యం చాలా విలువైనదనీ దానిని సద్వినియోగం చేసుకోవాలనీ మంచి లక్ష్యాలు నిర్దేశించుకోవాలనీ పిలుపునిచ్చారు. ఎందరో వీరవనితలు మనకు ఆదర్శం కావాలనీ శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి, రాణీ రుద్రమదేవి, సరోజినీ దేవి, యూసఫ్ జాయ్ మలాలా వంటి వారిగురించి తెల్సుకోవాలనీ మీ జీవితాలు కూడా మరొకరికి ఆదర్శవంతంగా వుండేటట్లు లక్ష్యాలు వుంచుకోవా లన్నారు. అధ్యక్షురాలు తిరుమలదేవి మట్లాడుతూ విద్యార్ధి దశనుండే స్నేహతత్వం, సమాజసేవ, వంటి మంచి లక్షణాలు పెంపొందించు కోవాలని, అమ్మాయిలు అన్నిరంగాల్లో రాణించటానికి మంచినడవడిక, క్రమశిక్షణ అవసరమనీ, తల్లిదండ్రులు గురువులకు మంచుపేరు తీసుకుని వచ్చేవిధంగా వుండాలన్నారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ పాఠశాల అంటే కేవలం చదువు మాత్రమే కాదనీ జీవిత లక్ష్యాలను నిర్దేశించే కర్మాగారం అనీ అందులో ప్రతి ఒక్కరి పాత్రవుంటుందనీ, పాఠశాలలో మంచి విద్యావంతులైన ఉపాధ్యాయనీలున్నారని వారి సేవలు అభినందనీయమని వారి సేవలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు ప్రభాకరరావుకు పరామర్శ

విశాలాంధ్ర-కొల్లూరు : ప్రమాదవశాత్తు రహదారిపై పడిపోయి గాయలపాలైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బావిరెడ్డి ప్రభాకరరావును సీపీఐ నాయకులు శుక్రవారం ఆయన గృహంలో పరామర్శించారు. ప్రభాకరరావు తండ్రి అయిన సీపీఐ దివంగత నాయకులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు సమస్మరణ పనులు ఏర్పాట్ల కోసం శుక్రవారం ఆయన వెళుతున్న సమయంలో రహదారిపై అదుపుకోల్పోయి పడిపోవడంతో కాలుకు తీవ్ర గాయం అయ్యింది. దీనితో జిల్లా సీపీఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఐ నాయకులు గంట రాంబాబు, సీపీఎం నాయకులు అమర్లూరి కృపానందం, సనకా అగ్గిరామయ్య, బీసీ సంఘం నాయకుడు వాస్‌దేవ్ గౌడ్, స్థానికులతో కలసి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఏజీపీగా ముప్పరాజు రవీంద్ర

విశాలాంధ్ర-దర్శి : దర్శి సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో ఏజీపీగా ముప్పరాజు రవీంద్ర నియమితులయ్యారు. కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లాకు నూతన రైల్వే మార్గం

విశాలాంధ్ర - కనిగిరి: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు నుండి దొనకొండ వరకు నూతన రైల్వే లైన్ నిర్మాణాన్ని ముందుగా ప్రారంభించాలని గతంలో కేంద్రాన్ని కోరినట్టు తెలిపారు. తరువాత పొదిలి మీదుగా నడికుడి శ్రీకాళహస్తి రైల్వే మార్గాన్ని నియమిస్తున్న దృశ్య ఒంగోలు నుండి పొదిలి వరకు నూతన రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరగా ఒంగోలు దొనకొండ రైల్వే మార్గాన్ని పొదిలి మీదుగా ఏర్పాటు చేయుటకు వివరనాత్మక ప్రాజెక్టు వివరాలను సేకరిస్తున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

దొరై షణ్ముగ మణిని కలిసిన గిద్దలూరు బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : తమిళనాడు రాష్ట్ర బిజెపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ దొరై షణ్ముగ మణిని మర్యాదపూర్వకంగా చెన్నైలో ఐటీసీ హోటల్‌లో కలిసిన ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, సత్యవేడు అసెంబ్లీ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీకాంత్. గిద్దలూరు సమస్యల మీద ఆయనకి వినతిపత్రం అందజేశారు. ప్రధాన సమస్య గిద్దలూరు రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గిద్దలూరు లో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా బిజెపి కేంద్ర సాయంతో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అలాగే సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలంటూ తమిళనాడు రాష్ట్ర బిజెపి వైస్ ప్రెసిడెంట్ దొరై షణ్ముగమని దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి అక్కడ రైల్వే బ్రిడ్జి సైనిక్ స్కూల్లో ఏర్పాటు చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని అప్పిశెట్టి ఉదయ శంకర్కు హామీ ఇచ్చారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర - సింగరాయకొండ : జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సాంత్వన సేవా సమితి ఆధ్వర్యంలో బాలికల సంరక్షణ పై సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ పరిధిలోని ఐటిఐ కాలేజీ ప్రాంగణంలో శుక్రవారం గోడపత్రికలను ఆవిష్కరించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డా. డోలా బాల వీరాంజనేయస్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ అందరి బాధ్యత అని అదేవిధంగా వారికి ఉన్నత విద్యా అవకాశాలను పెంచి తద్వారా మహిళా సాధికారతను సమానత్వాన్ని సాధించుకునేటట్లు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో సంస్థ డైరెక్టర్ రావినూతల జయ కుమార్ మాట్లాడుతూ 2008 నుండి జనవరి 24 న ప్రతి సంవత్సరం బాలికల సంరక్షణ పై అవగాహన కోసం బాలిక దినోత్సవం జరుపుకుంటున్నామని, వారికి సామాజికంగా ఆర్థికంగా మౌలిక సదుపాయాలు కనిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా, మండల అధికారులు సింగరాయకొండ సీఐ, హజరత్తయ్య, ఎస్సై మహేంద్ర పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చెరువుకొమ్ము పాలెం గ్రామంలో చెరువుకొమ్మపాలెం గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి జనసేన పార్టీ ముఖ్య నాయకులతో కలసి కొండపి నియోజకవర్గం సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉందని తెలుసుకుని పంచాయతీ కార్యదర్శితో ఫోన్లో మాట్లాడడం జరిగింది. త్వరలో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలియజేశారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అదేవిధంగా మంత్రివర్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, దామచర్ల సత్య వారి దృష్టికి కూడా గ్రామ సమస్యలు తీసుకొని వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు షేక్ ఖాజావలి, గోగన చిన్నబాబు, కనపర్తి మదనమోహన్, నల్లపు పెద్ద బ్రహ్మయ్య, పులి రాజేష్, బిరుదుల దానయ్య, ఎదురు వసంత రెడ్డి, బిరుదుల ఏసోబు, చొప్పర క్రాంతి, సత్తెనపల్లి చంద్ర, వేల్పుల వెంగళరావు, నల్లపు వీరనారాయణ, ముప్ప కోటేష్, ముప్వా చిన్న, ముప్వా నాని, దారం పవన్ కుమార్, తాళ్లూరి నరసింహం, ముప్వ రమేష్, గెరిక మహేష్, బెజవాడ రాజేష్ పాల్గొన్నారు.

చెంచుకాలనీలో ఉచిత ఆధార్ సేవల కేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-గిద్దలూరు : వెంకట శివ ప్రసాద్, ఐ.టి.డి.ఎ శ్రీశైలం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఎ.పి.ఐ.ఓ మధుసూదనరావు, ప్రకాశం జిల్లా చెంచు గిరిజన గ్రామాల అధికారి గిద్దలూరు మండలంలోని దిగువమెట్ట చెంచు గిరిజన గ్రామంలో ఆధార్ సేవా కేంద్రంను శుక్రవారం ఏర్పాటు చేశారు. చెంచు గ్రామ ప్రజలకు 20 కొత్త ఆధార్ సర్వీసులు, 5 బయోమెట్రిక్ అప్డేట్స్, 5 డెమోగ్రఫిక్ అప్డేట్ సర్వీసులు మొత్తం 30 సర్వీసులు అందజేయడం జరిగింది. ఇదే విధంగా చెంచు ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల గురించి చర్చించి వారిలో అర్హత ఉన్నటువంటి వారికీ కావాల్సిన ఆవశ్యకపత్రాలు, ముఖ్యమైన కార్డులు డ్రైవ్ ద్వారా అందజేస్తామని వివరించారు. ఈ క్యాంప్‌ను ఆధార్ ఆపరేటరు మహమ్మద్ దవల ద్వారా సిటీ ఆధార్ సంస్థ కోర్డినేటరు కమల్ సమన్వయంతో జరిగింది. ఇక్కడ నూరు శాతం క్రొత్త ఆధార్ మరియు అప్డేట్ సర్వీసులు పూర్తి అయ్యేవరకు క్యాంపులు కొనసాగించి సేవలు అందిస్తామని సూచించారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పరిటాల 20వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో నిర్వహించిన కంటి వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. ఎల్వీ.ప్రసాద్ కంటివైద్యశాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మొత్తం 80 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 20 మందిని శస్త్రచికిత్సలకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైదులు బాషా, నాగరాజు, గ్రామ తెలుగు యువత నాయకులు కోట రవి, కోట శ్రీనివాసరావు, అల్లంనేని సాయి, పమిడిమళ్ల వెంకటేశ్వర్లు, పిన్నింటి రఘు, కోట సుమంత్, పిన్నింటి బాలకృష్ణ, అల్లంనేని సుధీర్, బెల్లం సురేష్ కోట ఆంజనేయులు, కోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

వెంగయ్యకు సన్మానం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల టీడీపీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్యకు అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం లా కళాశాల నందు పీహెచ్‌డీ డాక్టరేట్ పొందినందుకు శుక్రవారం మండలంలోని చింతపూడు పంచాయితీకి చెందిన టీడీపీ నాయకులు, అభిమానులు డాక్టర్ వెంగయ్యను సన్మానించి అభినందనలు తెలిపారు. కోమటికుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు పసుపులేటి గురుకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరాంజనేయులు, చింతపూడు మాజీ సర్పంచి రాజు, టీడీపీ నాయకులు అట్లూరి రామకృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

26న మాంసాహారం నిషేధం

విశాలాంధ్ర-చీమకుర్తి : ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఈనెల 26వ తేదీ ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా చీమకుర్తి పట్టణంలో మాంసాహార నిషేధించడం జరిగింది. 26వ తేదీ జంతు వధశాలను మూసివేయవలసిందిగా,అలాగే ఆరోజు చికెన్ స్టాల్స్, మటన్ స్టాల్స్, చేపల అమ్మకం, వంటి షాపులను తెరవకూడదని అలాగే హోటల్స్ లో ఆరోజు చాపలు,కోడి, మటన్,లాంటి కూరలను కూడా నిషేధించడం అయిందని వీటికి భిన్నంగా ఎవరైనా ప్రవర్తించు వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య తెలియజేశారు.

ఆడపిల్లలు స్వేచ్ఛగా ఎదగాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించి స్వేచ్ఛగా పెరగాలని,సమాజానికి పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు.శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు సమస్యలు ఉంటాయి వాటి గురించి మనం చర్చించుకోవాలన్నారు.సంవత్సరంలో ఒక రోజున బాలికల సమస్య గురించి పెద్ద ఎత్తున చర్చ జరగాలన్నారు. చర్చ జరిగినప్పుడు ఆ బాలికల సమస్యలు,సమాజం బాలికల పట్ల ఎలా వ్యవహరిస్తుంది అనే విషయం తెలుస్తుందన్నారు.తద్వారా కొంత మార్పు జరిగే అవకాశం ఉందన్నారు.దాన్ని ఆశించి ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన బాలికా దినోత్సవం జరుపు కోవడం జరుగుతుందన్నారు. జాతీయ బాలికా దినోత్స వాన్ని 2008 సంవత్సరంలో మొదలు పెట్టి సుమారు 17 సంవత్సరాల నుండి కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు.తద్వారా పురోగతి సాధిస్తున్నామన్నారు.2015 సంవత్సరం జనవరిలో కేంద్ర ప్రభుత్వం బేటి బచావో- బేటి పడావో అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి 10 సంవత్సరాలుగా నిర్వహిస్తుందన్నారు. పిల్లల్లో లింగ నిష్పత్తి మెరుగు పరచటం,బాలికలను విద్యలో ప్రోత్సహించడం,స్త్రీ అక్షరాస్యత మెరుగు పరచడంలో మెరుగైన ఫలితాలతో రాష్ట్రాన్ని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడు తుందన్నారు.జిల్లాలో 11 నుండి 18 సంవత్సరాలలోపు కిషోర బాలికలు 49,535 మంది ఉన్నారన్నారు. వీరిలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూసుకోవాలన్నారు. ఆడపిల్లలను రక్షిద్దాం-ఆడపిల్లలను చదివిద్దాం అనే కార్యక్రమం సందర్భంగా సంతకాల సేకరణలో జిల్లా కలెక్టర్ సంతకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ,బాపట్ల జిల్లా,జిల్లా పరిషత్ పాఠశాలలోని పిల్లలకు ఆడపిల్లల ప్రాముఖ్యత,హెల్ప్ లైన్ నంబర్లు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించింది.విద్యాశాఖ సమన్వయంతో ఉన్నత పాఠశాలలు, మున్సిపల్ ఉన్నత పాఠశాలలు, కెజిబివిలు,మోడల్ పాఠశాలలు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా,ప్రతి సంస్థ నుండి వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో నిలిచిన 120 మంది పిల్లలకు,క్రీడలపై జాతీయ స్థాయిలో ఆడిన వారికి,సెకండరీ విద్యను ప్రోత్స హించేందుకు, బాలికలను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ అధికారి గ్లోరియా,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె.ఉమా,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జె.రాజదిబోరా,బీసీ సంక్షేమ శాఖ అధికారి జివి శివలీల,జిల్లా విద్యా శాఖ అధికారి పురుషోత్తం, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,ఇతర అధికారులు,బాలికలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకంపై కలెక్టర్ ఆదేశాలకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - బాపట్ల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయం అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకట్రావు తెలిపారు.సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పనులు లేక పల్లెలు వలసలు వెళుతున్నారని ఉపాధి హామీ పథకంలో పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ లిఖితపూర్వకంగా కోరిన వెంటనే కలెక్టర్ వెంటనే అధికారులను ఆదేశించి లక్ష్యాలను నిర్దేశించటం శుభపరిణామం అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. అదేవిధంగా కూలీలకు రోజువారి వేతనం 700 ఇవ్వాలని కోరారు. అదేవిధంగా నివేషణ స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు నివేశన స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయించాలన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబి శ్రీధర్ ఉన్నారు

వైఎస్ఆర్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎన్నిక

విశాలాంధ్ర-కురిచేడు: దర్శి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా కురిచేడు మండలం నుండి నలుగురికి చోటు దక్కింది నియోజకవర్గంలో పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులుగా మాజీ మండల ఎంపీపీ మేరువ సుబ్బారెడ్డికి వరించింది.అలాగే వింటర్ ఎక్స్ వాల్ వింగ్ అధ్యక్షులుగా వీరగంధ కోటయ్యను, బీసీ సెల్ అధ్యక్షులుగా నిమ్మ కాయల రాజయ్య యాదవ్, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షు లుగా పెండ్యాల సాంబ శివరావులను ఎంపిక చేశారు. నియోజకవర్గ స్థాయిలో నలుగురికి పార్టీ పదవులు ఇచ్చిన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి జడ్పీ చైర్మన్ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

27 నుంచి జీ తెలుగులో ఎన్నాళ్లో వేచిన హృదయం

విశాలాంధ్ర - ఒంగోలు : జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోందన్నారు . కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారన్నారు.కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్య లేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయలన్నారు. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కళ్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక వీక్షించాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

విశాలాంధ్ర - వేమూరు : అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకున్న ఇరువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులు నిమిత్తం శుక్రవారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులు అందజేశారు. మండలం లోని పెరవలి గ్రామానికి చెందిన దండే వెంకట్రామయ్య,వేమూరు గ్రామానికి చెందిన కైతేపల్లి అశోక్ కుమార్‌లు ప్రైవేటు వైద్యశాలలో చికిత్స చేయించు కోగా వారి వైద్య ఖర్చుల నిమిత్తం వెంకటరామయ్యకు రూ.46,800,అశోక్ కుమార్‌కు 38,500ల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

డీజీపీకి పౌరసన్మానం

విశాలాంధ్ర - కారంచేడు : రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావుకు గ్రామ ప్రజలు పౌరసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధత కార్యదక్షత, నిజాయితీకి మారుపేరు డీజీపీ ద్వారకాతిరుమలరావు అని పేర్కొన్నారు.ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ పనిచేశారని గుర్తు చేశారు.

ప్రజా రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖను అనుక్షణం అప్రమత్తం చేస్తూ ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను అమలు చేశారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రజలకు విశేష సేవ అందించిన ద్వారకా తిరుమలరావు అత్యున్నత స్థానానికి ఎదిగారన్నారు. ద్వారకా తిరుమలరావు జీవితం పోలీస్ శాఖలోని ఎందరికో ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ద్వారకాతిరుమలరావును గజమాలతో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, గుంటూరు రేంజ్ ఐజి శ్రేష్ట త్రిపాఠి,బాపట్ల ఎస్పీ తుషార్ డూడి,సిఐలు రమణయ్య,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీహరి, పాదవీరయ్య,షేక్ శంషుద్దీన్,తాటి నాగేశ్వరరావు,నాయకులు రామకృష్ణ, శ్రీనివాసరావు , అధికారులు పాల్గొన్నారు.

మహిళా సమస్యల పరిష్కారానికి గ్రామసభ

విశాలాంధ్ర - మార్టూరు : గ్రామంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,ఆ సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తామని కొలలపూడి గ్రామ సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు.శుక్రవారం మహిళ గ్రామ సభ నిర్వహించారు.మహిళలకు కుట్టు మిషన్ నేర్పించుటకు ఏర్పాట్లు చేస్తానని సర్పంచ్ తెలిపారు.గ్రామసభలో మహిళలు చెప్పిన సమస్యలు త్వరలో పరిష్కారం చేస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా గ్రామసభ నిర్వహించి,మహిళల సమస్యలు గుర్తించాలని కోరడంతో మహిళ గ్రామ సభ నిర్వహించినట్లు సెక్రెటరీ సుధాకర్ తెలిపారు.గ్రామంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తెస్తే, పై అధికారులకు తెలియపరుస్తానని మహిళ పోలీస్ కారుణ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

26న ఉచిత షుగర్,కిడ్నీ పరీక్షలు

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు గన్నవరం రోడ్డులో రెండు దశాబ్దాల కాలం నుండి నడుపుతున్న డాక్టర్స్ ఎక్స్ రే లేబరేటరీలో జనవరి 26 ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా ఉచితంగా షుగర్,కిడ్నీ పరీక్షలు చేస్తామని ల్యాబ్ నిర్వాహకులు షేక్ కాలేషా, మొహమ్మద్ షఫీ ఓ ప్రకటనలో తెలిపారు.రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం అన్ని రకాల పరీక్షలపై 20శాతం రాయితీ కలదు.గత 20 సంవత్సరాలుగా మమ్మల్ని ఎంతగానో ఆదరించి మా అభివృద్ధికి తోడ్పాటు అందించిన మార్టూరు పరిసర గ్రామ ప్రజలకు కొంత సేవ చేయాలనే ఉద్దేశంతో వారి తాతయ్య నాయనమ్మ పేరు మీద కాలేషా సైదా,చాంద్ బి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండేందుకు కృషి చేస్తానన్నారు.ఈ అవకాశాన్ని మార్టూరు పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని షఫీ కోరారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించండి

నోట్ బుక్స్‌తో విష్ చేయండి : ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : ఈనెల 26వ తేదీన తనను కలిసేందుకు వచ్చే వారు ఎవరు బొకేలు, కేకులు పూలమాలలు, శాలువాలు తీసుకురావొద్దని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.అలాంటి వృధా ఖర్చుల స్థానంలో విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఆయా గ్రామాల్లో పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో,విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు,బ్యాగులు,పెన్సిల్లు,అంగన్వాడి పిల్లలకు మ్యాట్లు,చిన్న వాటర్ బాటిళ్లు,ఇతర వాటిని అందించాలని కోరారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు,అనాధ శరణాలయాల్లో వృద్ధులకు పండ్లు పాలు పంపిణీ చేయాలని సూచించారు. అందరూ ఒక కొత్త నిర్ణయం తీసుకొని,అమలు చేయాలని కోరారు. ఇలాంటి సమాజహిత కార్యక్రమం చేపట్టడం ద్వారా పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.